క్లుప్తంగా

డాక్టరేట్ ప్రదానం


శారద

వెంకటాచలం: విక్రమ సింహపురి యూన్సివర్సిటీ విద్యార్థిని ఎంబేటి శారద డాక్టరేట్ అందుకున్నారు. ఆమె మెరైన్ బయాలజీ విభాగం ప్రొఫెసర్ జీ.విజయానంద్ కుమార్‌బాబు పర్యవేక్షణలో పశ్చిమ గోదావరి ప్రాంతంలోని ఆక్వాకల్చర్ పాండ్స్‌లో బ్యాక్టీరియల్ డైవర్సిటీ అనే అంశంపై పరిశోధన చేశారు. డాక్టరేట్ పొందిన శారదను అధ్యాపకులు అభినందించారు.

ఆరోగ్యశ్రీ కార్డుల అందజేత



విడవలూరు: మండలంలోని ఊటుకూరు సచివాయం పరిధిలో నూతనంగా మంజూరైన 957 ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు అందించడం జరిగిందని విడవలూరు పీహెచ్‌సీ డాక్టర్ హరికృష్ణ బుధవారం తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ జయశ్రీ, హెల్త్ సూపర్‌వైజర్ పద్మ, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసమూర్తి, ఏఎన్ఎం మేరీ దివ్య, సర్పంచ్ వెంకటేషమ్మ, ఎంపీటీసీ శేషమ్మ పాల్గొన్నారు.

అధ్యయన కేంద్రంలో చిన్నయసూరి జయంతి



వెంకటాచలం: మండలంలోని సరస్వతి నగర్ వద్దనున్న ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో రచయిత పరవస్తు చిన్నయసూరి జయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం డైరెక్టర్ మాడభూషి సంపత్‌కుమార్ మాట్లాడుతూ చిన్నయసూరి తెలుగుభాషకు చేసిన సేవను కొనియాడారు. కార్యక్రమంలో కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కమిటీల్లో మండలానికి ప్రాధాన్యం

పొదలకూరు: వైఎస్సార్‌సీపీ అనుబంధ కమిటీల్లో మండలానికి ప్రాధాన్యం లభించింది. పార్టీలో క్రియాశీలకంగా ఉన్న నాయకులు, కార్యకర్తలకు జిల్లా కార్యవర్గాల్లో పదవులు లభించాయి. వైఎస్సార్‌సీపీ టీయూసీలో జిల్లా సెక్రటరీగా నర్సయ్య, సేవాదళ్ విభాగం జనరల్ సెక్రటరీగా డి.విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా యూత్ విభాగం సెక్రటరీలుగా పి.అశోక్‌కుమార్‌రెడ్డి, రావుల ఇంద్రసేన్‌గౌడ్, తాళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా వీవర్స్ సెల్ ఉపాధ్యక్షుడిగా సోమా భాస్కరరావు, వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడిగా ఆదూరు వెంకటసుబ్బయ్య, సెక్రటరీగా దామిశెట్టి శ్రీనివాసులు, స్టూడెంట్ విభాగం జనరల్ సెక్రటరీగా అమరా శివకుమార్, ఎస్టీ సెల్ సెక్రటరీగా మల్లిక చిట్టెమ్మ, జిల్లా పబ్లిసిటీ సెల్ జనరల్ సెక్రటరీగా మూలి సతీష్‌కుమార్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా కండే వాసుదేవరావు, పంచాయతీరాజ్ విభాగం జనరల్ సెక్రటరీగా వాకాటి శ్రీనివాసులురెడ్డి, మహిళా విభాగం సెక్రటరీగా కండే సులోచనమ్మ, బీసీ సెల్ జాయింట్ సెక్రటరీగా కె.పెంచలభాస్కర్, క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడిగా లక్కు స్వరాజ్, జిల్లా మైనారిటీ జనరల్ సెక్రటరీగా ఎస్కే అంజాద్, రైతు విభాగం సెక్రటరీగా ఎనిమిరెడ్డి పెంచలరెడ్డి నియమితులయ్యారు.

మెన్స్ టోర్నీ బ్రోచర్ ఆవిష్కరణ



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : ఈనెల 24న నెల్లూరు క్లబ్‌లో ఒక్కరోజు మెన్స్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ తెలిపారు. నవాబుపేటలోని ఆయన కార్యాలయంలో జిల్లా నాన్ మెడలిస్ట్ ఓపెన్ మెన్స్ డబుల్స్ టోర్నమెంట్ బ్రోచర్‌ను ఆయన బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక్కరోజు టోర్నీలో అండర్- 18, 18–35, 35–45, 45–55 ఏళ్లు దాటిన వారు కూడా పాల్గొన వచ్చన్నారు. ఉదయం 7 నుంచి పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 23 వరకు పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మల్లికార్జునరెడ్డి, రామలింగారెడ్డి, చంద్రారెడ్డి, శివారెడ్డి, నారాయణరావు, రత్నాకర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా వాకర్స్ నూతన కార్యవర్గం

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో మహిళా వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఎం.భారతి, సెక్రటరీగా వి.ప్రమీలమ్మ, ట్రెజరర్‌గా కె.సుశీలమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరు రెండు సంవత్సరాలపాటు పదవిలో ఉంటారు.

ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి


మహిళకు కొత్త ఆరోగ్యశ్రీ కార్డు అందజేస్తున్న మంత్రి గోవర్ధన్‌రెడ్డి

పొదలకూరు: 'డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం పేద ప్రజలకు వరం. వారికి మరింత మెరుగైన వైద్యం అందించాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రూ.25 లక్షల వరకు పరిమితిని పెంచారు.' అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. పొదలకూరులో బుధవారం కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.5 లక్షల వార్షికాదాయం ఉన్న ప్రతి ఒక్కరూ రేషన్‌కార్డుతో పనిలేకుండా ఆరోగ్యశ్రీకి అర్హులన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించిన విషయాన్ని గుర్తుచేశారు. టీడీపీ హయాంలో ఈ పథకానికి రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తే తమ ప్రభుత్వం అక్షరాల రూ.11 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఎలాంటి వ్యాధులకైనా కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకునే వెసులుబాటు ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు నరసింహారావు, కావ్య, రిషిత, నాయకులు కోనం చినబ్రహ్మయ్య, పి.పోలిరెడ్డి, ఎస్కే అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

కర్మక్రతువులకు స్థలం పంపిణీ

పట్టణంలోని గాయత్రి ఉపాసక సంఘం విజ్ఞప్తి మేరకు కర్మక్రతువుల నిమిత్తం చిట్టేపల్లి తిప్ప వద్ద సర్వే నంబర్ 707లో స్థలాన్ని కేటాయించి అందుకు సంబంధించిన పట్టాను మంత్రి అందజేశారు. కర్మక్రతువులకు స్థలం లేక ఇబ్బందులు పడుతుండడాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించిన తహసీల్దార్‌కు సూచించి బుధవారం పట్టాను ఆ సంఘం నాయకులు రాధాకృష్ణయ్య, ప్రసాద్‌స్వామి, ఎం.రాజశేఖర్ తదితరులకు అందజేశారు.

గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం


నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

ఇందుకూరుపేట: మండలంలోని కొత్తూరు చింతోపులో మాతమ్మ ఆలయ నిర్మాణానికి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ట్రస్ట్ నుంచి రూ.లక్షను ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి విరాళంగా ఇచ్చారు. నగదును నెల్లూరులోని తన స్వగ్రహంలో బుధవారం గ్రామస్తులకు అందజేశారు. అలాగే ఈసబత్తిన సాయి, ఈసబత్తిన చరణ్ అనే ఇద్దరు చిన్నారులకు ట్రస్ట్ ద్వారా ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించి బాండ్లను ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన వృద్ధురాలు వెంకటసుబ్బమ్మకు వైద్య ఖర్చుల కోసం మరో రూ.20 వేలను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రాజారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ


ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

పొదలకూరు: స్థానిక వినాయకమాన్యం వద్ద నూతనంగా వాటర్ ట్యాంక్ నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. పట్టణానికి మంచి నీటిని సరఫరా చేసేందుకు కండలేరు నుంచి ప్రత్యేక పైప్‌లైన్ నిర్మాణ పనులకు నిధులను మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంజూరు చేయించారు. టెండర్ల ప్రక్రియ పూర్తి చేసుకుని పైప్‌లైన్ పనులను కూడా ప్రారంభించారు. ఫలితంగా పట్టణంలో మొత్తం 9 రక్షిత మంచినీటి ట్యాంక్‌లను నిర్మించేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

- ఏఎస్‌డబ్ల్యూఓ నరసింహారెడ్డి


స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్న నరసింహారెడ్డి

మనుబోలు: విద్యార్థులు కష్టపడి చదివి వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఏఎస్‌డబ్ల్యూఓ నరసింహారెడ్డి తెలిపారు. యూటీఎఫ్ రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను మనుబోలులోని ఎస్సీ బాలికల వసతిగృహంలో బుధవారం 10 తరగతి విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్నందున ఏకాగ్రతతో చదవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, వసతిగృహాల్లో చదివే విద్యార్థుల కోసం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూఓలు మహేశ్వరి, సుధాకర్ పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులకు నిత్యావసరాల పంపిణీ

ఇందుకూరుపేట: తుఫాన్ ప్రభావానికి గురైన మండలంలోని కొత్తూరు మజారా రావూరు డొంక గిరిజన కాలనీ వాసులకు ఏఆర్డీ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సర్పంచ్ ఈగ విజయమ్మ చేతుల మీదుగా 50 కుటుంబాలకు సరుకులను అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రాంబాబు, యానాది సమాఖ్య మండల కార్యదర్శి పసుపులేటి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

- విడవలూరు: రూరల్ డెవలప్‌మెంట్ నెల్లూరు వారి సహకారంతో మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన తుఫాన్ బాధితులకు నిత్యావసర సరుకులు అందించినట్లు ఎంపీడీఓ శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. సముద్ర తీర ప్రాంతానికి వచ్చి ఈ సహాయం అందించిన ఏఆర్డీ సంస్థకు రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ బుచ్చింగారి తిరుపతయ్య కృతజ్ఞతలు తెలిపారు.
- వెంకటాచలం: మండలంలోని చవటపాళెం పంచాయతీ పరిధిలో 35 గిరిజన కుటుంబాలకు నవజీవన్ ఆర్గనైజేషన్, బ్రిడ్జి స్టోన్ ఇండియా సౌజన్యంతో గ్రామీణ పర్యావరణం, వ్యవసాయాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి 15 కేజీల బియ్యం, పప్పులు, నూనె, చింతపండు తదితరాలను అందజేశారు. కార్యక్రమంలో కె.సహదేవయ్య, వై.భవన్, ఆరుముళ్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

నేడు ట్యాబ్‌ల పంపిణీ

కోవూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండలంలోని ఉన్నత పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేయనుంది. తొలి విడతగా విద్యా కేంద్రానికి 250 ట్యాబ్‌లను పంపారు.

కాంగ్రెస్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడిగా నాగరాజు

ముత్తుకూరు: కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడిగా ముత్తుకూరుకు చెందిన దుంపల నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆదేశాలు జారీ చేశారు. మాజీ ఎంపీ చింతా మోహన్, జిల్లా అధ్యక్షుడు పంట శ్రీనివాసులురెడ్డి సహకారంతో ఈ నియామకం జరిగిందని నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

- డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు


మాట్లాడుతున్న వీరి చలపతిరావు

కొడవలూరు: ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు తెలిపారు. మండలంలోని యల్లాయపాళెం-1 సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' అనే కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన గ్రామ కూడలిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేశారన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వైద్యశాలలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశారన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం పొందే వెసులుబాటు కల్పించినట్లు చెప్పారు. పేదల చెంతకే ప్రభుత్వ పథకాలను చేరుస్తున్నట్లు తెలిపారు. పేదలు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని విశ్వసించి వారి అభ్యున్నతికి అనేక సంస్కరణలు తెచ్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని స్పష్టం చేశారు. ఆయన్ను మళ్లీ సీఎంను చేయాలని కోరారు. అనంతరం సచివాలయం-1 పరిధిలో అందించిన రూ.36.33 కోట్ల వివరాలను డిజిటల్ బోర్డుపై ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ గాలి జ్యోతి, విజయ డెయిరీ డైరెక్టర్ ఇసనాక సునీల్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ జడ్డా అమరావతి, ఎంపీటీసీ కేతిరెడ్డి వెంకటరమణారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తాటిపర్తి భాస్కర్, దేవిరెడ్డి సాయిరెడ్డి, ఎస్కే మహబూబ్ బాషా, సమీఉద్దీన్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా జగనన్న

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి


చెక్కులను అందజేస్తున్న మంత్రి

నెల్లూరు(దర్గామిట్ట): వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గానికి చెందిన ఇద్దరికి రూ.6 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను మంత్రి బుధవారం నెల్లూరు నగరంలోని డైకస్‌రోడ్డులో క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థిక సహాయం చేస్తున్నట్లు చెప్పారు.

పొదలకూరులో రూ.37 కోట్లతో అభివృద్ధి పనులు

- విద్యుత్ లైన్ షిఫ్టింగ్‌కు రూ.80 లక్షలు
- వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి


మోటార్‌బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు

పొదలకూరు: రూ.37 కోట్లు మంజూరు చేయించి పట్టణంలో సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రెయిన్లు, ఇతర అభివృద్ధి పనులను పూర్తి చేయించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. స్థానిక అగచాట్లపురం, శింగయ్య చేను ప్రాంతాల్లో ఇళ్లపై వెళ్తున్న 11 కేవీ విద్యుత్ లైన్ షిఫ్టింగ్ పనులను రూ.80 లక్షలతో చేపట్టేందుకు, రూ.30 లక్షలతో కొత్త సీసీ రోడ్ల నిర్మాణానికి బుధవారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ సబ్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఏసీ సుబ్బారెడ్డి హయాంలో పొదలకూరు విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 11 కేవీ విద్యుత్ లైన్లు పేదల ఇళ్లపై వెళ్తుంటే వాటిని తొలగించాలని గడప గడపకు కార్యక్రమంలో తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. విద్యుత్ అధికారులు లైన్లు మార్చేందుకు రూ.80 లక్షలు అంచనాలు వేసి చెల్లించాల్సిందిగా సూచించారన్నారు. పేదలు నగదు చెల్లించలేరని రకరకాల ప్రయత్నాలు చేసి వీలుపడక చివరకు పంచాయతీ నిధుల ద్వారా చెల్లిస్తామని లేఖ అందజేసినట్లు తెలిపారు. పేద ప్రజలు ఒక్క రూపాయి చెల్లించకుండా రూ.80 లక్షలతో పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. మంత్రి రాక సందర్భంగా సంగం రోడ్డు కాకాణి రమణారెడ్డి విగ్రహం వద్ద నుంచి గేటు సెంటర్ వరకు యువకులు పెద్ద ఎత్తున మోటార్‌బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు జి.శ్రీనివాసులు, షాకీరాబేగం, సర్పంచ్ చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన


శంకుస్థాపన చేసిన చైర్‌పర్సన్ తదితరులు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ పరిధిలోని 20వ వార్డు రామచంద్రాపురంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ బుధవారం శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గడప గడపకు కార్యక్రమంలో భాగంగా సిమెంట్ రోడ్ల నిర్మాణానికి హామీ ఇచ్చారన్నారు. అందులో భాగంగా రూ.25 లక్షలు నిధులు మంజూరు చేయించారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కత్తి శ్రీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకుడు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విజయానికి కృషి చేస్తా

కోవూరు: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేస్తానని ఆ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడుగుపాడు ఉప సర్పంచ్ ఎస్కే అహ్మద్ అన్నారు. బుధవారం ఆయన్ను జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత స్థానికంగా జరిగిన కార్యక్రమంలో అభినందించారు. అహ్మద్ మాట్లాడుతూ తనకు పదవి వచ్చిన నేపథ్యంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి రుణపడి ఉంటానన్నారు.

పలువురికి పదవులు

యువజన విభాగం కార్యదర్శిగా దేవారంసాయి యశ్వంత్‌రెడ్డి, జిల్లా క్రిస్టియన్ సెల్ సహాయ కార్యదర్శిగా శీరం ఎలీషా, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఏకశిరి లోక్‌సాయి, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండూరు సుజిత్‌రెడ్డి, ఐటీ విభాగం సహాయ కార్యదర్శిగా షేక్ జలీల్, యూత్ విభాగం సహాయ కార్యదర్శిగా జగదీష్‌శర్మ నియమితులయ్యారు.

షార్‌ను సందర్శించిన విద్యార్థులు



ముత్తుకూరు: మండలంలోని ముత్తుకూరు, కృష్ణపట్నం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు బుధవారం శ్రీహరికోటలోని సతీష్ ధావన్ రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని సందర్శించారు. అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 110 మంది 9, 10 తరగతులు విద్యార్థులు షార్‌కు వెళ్లారు. సైన్స్ అండ్ టెక్నాలజీ ఎక్స్‌పోజర్ ఆధారిత విద్యా సందర్శనలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు వెల్లడించారు. రాకెట్ల తయారీ, ప్రయోగం, పరిశోధన తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

రూ.40 లక్షలతో గోదాము నిర్మిస్తాం

మనుబోలు: రైతుల కోసం మండలంలోని అక్కంపేట గ్రామంలో మల్టీపర్పస్ గోదాము నిర్మిస్తామని నెల్లూరు సబ్ డివిజనల్ కో–ఆపరేటివ్ అధికారి జి.ఆదినారాయణ తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఆయన బుధవారం ఎంపీపీ గుండాల వజ్రమ్మతో చర్చించారు. అనంతరం సర్వేయర్ వెంకమ్మతో కలిసి గోదాము నిర్మాణం కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనుబోలు పీఏసీఎస్‌కు సంబంధించి 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము నిర్మించేందుకు ప్రభుత్వం 30 సెంట్ల భూమిని కేటాయించిందని తెలిపారు. నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఆయన వెంట సొసైటీ సీఈఓ చెంచోబులు, సీనియర్ అసిస్టెంట్ అరుణ్‌కుమార్ ఉన్నారు.

ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన



కోవూరు: ఈవీఎంలో ఓటు వేసే విధానంపై కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎం.పద్మజ ఓటు ఎలా వేయాలో వివరించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రహీం, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ మధు, ఏఎస్‌ఓ చంద్రశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, సబ్ ట్రెజరీ కార్యాలయ అధికారులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

కుడితిపాళెంలో రక్తదాన శిబిరం నేడు

ఇందుకూరుపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండలంలోని కుడితిపాళెంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరవుతారన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని ఆయన కోరారు.

విద్యుత్ స్తంభం ఏర్పాటుకు చర్యలు


స్థానికులతో మాట్లాడుతున్న కౌన్సిలర్

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ పరిధిలోని 16వ వార్డు అంబేడ్కర్ నగర్ వద్ద విద్యుత్ స్తంభం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ సంబంధిత అధికారులను కోరారు. బుధవారం ఆమె అంబేడ్కర్ నగర్‌లో పర్యటించారు. త్వరలో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయిస్తామని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దేవదాయ - ధర్మదాయ శాఖ

శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం

S.C. కాలనీ, యల్లాయపాళెం గ్రామం, కొడవలూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానము తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ నిధులతో మంజూరు కాబడిన పని " Construction of Temple (Above Basement Level) " కి గాను, అంచనా విలువ రూ.19.70 లక్షలతో చేపట్టుటకు ఆన్‌లైన్ ఇ-టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి కలిగిన వారు పై టెండర్ల వివరముల కొరకు https://apeprocurement.gov.in గల వెబ్‌సైట్ నందు చూడగలరు.

ఇట్లు : ఆలయ చైర్మన్

